## పేదింటి అమ్మాయికి అండగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు

**మల్కాజిగిరి, నవంబర్ 16 (జనంసాక్షి) :** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు స్ఫూర్తి తో మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, పేదవారికి తనకు తోచిన సహాయం చేయాలని మానవ దృక్పథంతో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన పిట్టల నాగరాజు శనివారం కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయికి అండగా నిలిచి ఆమె పెళ్లికి పుస్తే మెట్టలను అందజేసి మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. పేదరికం వల్ల తమ కుమార్తె వివాహానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని అమ్మాయి వివాహం కొరకు కుటుంబ సభ్యులకు పుస్తె మెట్టలను అందజేశారు. తమ కూతురు వివాహానికి పుస్తే మెట్టెలు



సహాయంగా అందించిన నాగరాజు కు అమ్మాయి కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విలేఖరికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

### 15 వేల రూపాయల ఆర్థిక సహాయం

**మల్కాజిగిరి (జనంసాక్షి) :** ఇటీవల కింద పడి గాయాలపాలై ఈసీఐఎల్ లోని సూర్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి విలేఖరి లక్ష్మారెడ్డిని శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ భర్త బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## డాక్టర్ సామ రవీందర్ రెడ్డికి జాతీయ స్థాయి పురస్కారం

- **ప్రస్తుతం మారుతున్న సమాజంలో బాధ్యతగల ఉపాధ్యాయులు ఎంతో అవసరం : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (జనంసాక్షి): ప్రస్తుతం మారుతున్న సమాజంలో బాధ్యతగల ఉపాధ్యాయులు ఎంతో అవసరం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. పాన్ ఇండియన్ మొదటి జాతీయ అవార్డు ప్రధానోత్సవం నగరంలోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరిగింది. సాహిత్యం, విద్య, కళలు, సమాజిక సేవ లాంటి రంగాల్లో సేవలందిస్తున్న వ్యక్తులకు గుర్తించి ఎంపిక చేసారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ సామ రవీందర్ రెడ్డి పాన్ ఇండియన్ మొదటి జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, గిన్నిస్ రికార్డు విజేత గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు మెమెంటో అందుకున్నారు. డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాలలో కూడా విద్యార్థుల అభివృదికి తన వంతు కృషి తప్పకుండా చేస్తానని, పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించే విధంగా



వారికి సలహాలు, సహకారం అందించడంలో వ్యక్తిగత వికాసం, నైపుణ్యాల అభివృద్ధికి కూడా పాటుపడాలని, లెర్నింగ్ బై డూయింగ్ అనే కాన్సెప్ట్‌కు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని, విద్యార్థులు డిగ్రీ కళాశాల స్థాయి నుంచి ఈ దిశగా ఆలోచించాలని తెలిపారు.అలాగే అవసరం వచ్చినప్పుడు తన వంతు సహకారం డిగ్రీ కళాశాలల కు తప్పకుండా అందిస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి రాజా, పద్మ, నాట్య భారతి నృత్య కళాకారులు పాల్గొన్నారు.



**అల్వాల్ నవంబర్ 16(జనం సాక్షి):** వెంకటాపురం డివిజన్ రాజీవ్ నగర్ పరిధిలో రూ. 16 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ అధికారులతో కలిసి పరిశీలించారు. మిగిలిన రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, నాయకులు సయ్యద్ మోసిన్, షరీఫ్, తాజుద్దీన్, జమధార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి డైరెక్టర్ల సహకారంతో కృషి చేస్తాం

- **నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాథోడ్ గీత సింగ్, వైస్ చైర్మన్ గా బలవంత రెడ్డి**



నవాబుపేట నవంబర్ 16 (జనం సాక్షి) కాంగ్రెస్ పార్టీలో పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ వైస్ చైర్మన్ బలవంతు రెడ్డి లు పేర్కొన్నారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైస్ చైర్మన్ గా డైరెక్టర్లుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పి మహేందర్ రెడ్డి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డిని వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నవాబుపేట మాదుముల గ్రామమైనప్పటికీ మార్కెట్ కమిటీ ని అభివృద్ధి పత్తి పశువుల సంత ధాన్యం కొనుగోలు మేకల సొంత ఏర్పాటు చేసి నవాబుపేట మార్కెట్ కమిటీ ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని వారు అన్నారు వికారాబాద్ జిల్లాలోని ఆదర్శ మార్కెట్ గా నిలుపుతామని వారు అన్నారు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మార్కెట్ కమిటీ అభివృద్ధికి మంత్రుల ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల సహకారంతో మరింత అభివృద్ధి దశలో భయానించేలా డైరెక్టర్ల సహకారంతో ముందుకు పోతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నరసింహారెడ్డి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



**అల్వాల్ నవంబర్ 16 (జనం సాక్షి):** ముత్యంరెడ్డి నగర్ పేస్ 1లో పార్క్ సుందరీకరణ పనుల లో భాగంగా బోర్‌వెల్ తవ్వకం, పార్క్ అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు నవీన్, ప్రేమ్, సాజిద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ చర్యతో పార్క్ అభివృద్ధి పనులకు నీటి వనరులు అందుబాటులోకి రానున్నాయి.

## కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో వెంకన్ గౌడ్



**బొంరాస్ పేట, నవంబర్ 16(జనం సాక్షి):** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ కుల గణన సర్వే ప్రశాంతంగా కొనసాగుతోంది.శనివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వే ను ఎంపీడీవో వెంకన్ గౌడ్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు కుటుంబ సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా

**మల్కాజిగిరి, నవంబర్ 16 (జనంసాక్షి) :** అడుక్కుంటే హక్కులు రావు పోరాటాలతోనే మన హక్కులను సాధించుకుందామని టిడబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా పేర్కొన్నారు.శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మల్కాజిగిరి నియోజక వర్గం స్థాయి మొదటి సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ సీనియర్ జర్నలిస్ట్ సబ్బ రాజేందర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా,జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మారెడ్డి, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, పటేల్ నర్సింహా, యాపురపు రవి, కుత్బుల్లాపూర్ టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అతిథులుగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత ఆత్మగౌరం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పనిచేస్తున్నదన్నారు. అనేక పోరాటాలకు నాయకత్వం వహించి సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అడుక్కుంటే హక్కులు రావని పోరాటాల తోనే సాధించగలమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గం పరిధి జర్నలిస్టుల ఐక్యత సంక్షేమ సమస్యల పై స్థానిక నాయకులు మాట్లాడారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నియోజక వర్గ స్థాయి కార్యవర్గం, కమిటీ ఎన్నిక జరిగింది.అధ్యక్షుడు పబ్బ



మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్య , కోశాధికారి సబ్బ రాజేందర్, ఉపాధ్యక్షులుగా సాంబ శివారెడ్డి, సుధాకర్, సహాయ కార్యదర్శులుగా వినోద్, గుంటి సహదేవ్, దీపక్ లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా తుపాకుల రమేష్, దుర్గాప్రసాద్, రాజు గౌడ్, కప్పల ప్రశాంత్, ఎల్లగౌడ్, మహేందర్ యాదవ్ లను ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు



# నవజాత శిశువుకు విజయవంతంగా చికిత్స

## అపోలో వైద్యుల నైపుణ్యానికి నిదర్శనం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇది అత్యంత కష్టమైన పని. ఎందుకంటే, నెలలు నిండకుండానే బిడ్డ జన్మించింది. ఆ బిడ్డకు వైద్యం చేయాలంటే ఎంతో నైపుణ్యం కావాలి. అందుకే, టెన్షన్‌కు ఫుల్‌స్టాప్ పడింది. వైద్యుల కృషి ఫలించింది. కేవలం 28 వారాలలో జన్మించిన, 760 గ్రాముల బరువు గల శిశువుకు కొత్త జీవితాన్ని ఇచ్చారు. ప్రాణాపాయ పరిస్థితులను అధిగమించేలా చేశారు. ఆరోగ్యంగా బిడ్డను డిశ్చార్జ్ కూడా చేశారు. ఇది అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ అధునాతన సాంకేతికత, నియోనాటల్ ఐసీయూ కేర్ నైపుణ్యం, వైద్యుల కృషికి నిలువుటద్దంగా నిలిచింది. 2024, ఆగస్టు 31వ తేదీన రాజమోహన్ రెడ్డి, కవిత దంపతుల బిడ్డను అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీహిల్స్‌కు 24l7 అత్యవసర సర్వీస్ ద్వారా తరలించారు. ఈ సర్వీస్ ప్రత్యేకంగా శిశువులను తరలించడానికి ఉద్దేశించినది. ఇందులో నిపుణులైన వైద్య, నర్సింగ్ బృందాలు ఉంటాయి. ఇందులో ట్రాన్స్‌పోర్ట్ ఇన్క్యుబేటర్లు, వెంటిలేటర్లతో కూడిన మొబైల్ నియోనాటల్ కేర్ యూనిట్ కూడా కలదు. ఈ శిశువు ముందుగా జన్మించింది. చాలా తక్కువ బరువు కలిగి ఉంది. నవజాత శిశువు ఆహారం తీసుకోవడంలో సమస్య వచ్చింది. మొదట కడుపులో పెరిటోనియల్ డ్రైన్ (చిన్న గొట్టం) ఉంచి శిశువును హీమోడైనమికల్‌గా స్థిరంగా ఉంచారు. అయితే, కడుపు ఉబ్బరం వేగంగా పెరగడంతో ల్యాపరోటమీ (శస్త్రచికిత్స) చేయాల్సి వచ్చింది. శస్త్రచికిత్స సమయంలో పెద్ద గ్యాస్ట్రిక్ వాల్ చీలిక కనిపించగా, దానికి చికిత్స చేసి, ఫీడింగ్ జెజునోస్టమీ (చిన్న ప్రేగు ద్వారా ఆహారం అందించే గొట్టం) ఉంచారు. శిశువుకు క్రమంగా ఆహార పరిమాణాన్ని పెంచుతూ ఆహారం అందించారు.

# తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్పం

## మహాపాదయాత్రలో పాల్గొనండి...

## మోతె శోభన్‌రెడ్డికి ఆహ్వానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్పం మహాపాదయాత్రలో పాల్గొనాలని ఉద్యమ నేత, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్ర విజయవంతం అవ్వాలని ఉద్యమ నేతలు కళాకారులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మోతె శోభన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దయానంద్, శరన్న నియోజకవర్గ కన్వీనర్ ఆర్‌కె భూపాల్, హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ నరసింహా చారి, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ మోయిన్, రాంబాబు, శేఖర్, శ్రీనివాస్, కాజా, లక్ష్మణ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెసోనెన్స్ కళాశాల 'రెసోఫెస్ట్'



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రెసోనెన్స్ కళాశాల వార్షిక ఉత్సవం 'రెసోఫెస్ట్' గచ్చిబౌలి స్టేడియంలో రెండో రోజూ కొనసాగింది. రెండోరోజు ఉత్సవంలో వెయిట్‌లిఫ్టర్ కరణం మల్లీశ్వరి, సినీ నటులు మురళీ శర్మ, సత్యదేవ్, రాహుల్ రామకృష్ణబీ కాంత రావు, IPS, Retd. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (IG) హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రెసోనెన్స్ హైదరాబాద్ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌తో పాటు వివిధ ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అత్యుత్తమ సంస్థ అన్నారు. అత్యుత్తమ అకడమిక్ పని తీరును కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు కూడా ఇదొక అవకాశమని పేర్కొన్నారు. అన్ని బ్రాంచ్‌లలో పోటీలు నిర్వహించామన్నారు. విజేతలందరితో గ్రాండ్ ఫినాలేను ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు.



# వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆయుర్వేదం అంటే కేవలం వైద్య పద్ధతి కాదు, ఇది మన జీవనశైలిని మార్చే మార్గం అని బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆసుపత్రి 4వ వార్షికోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రారంభించారు. హెల్త్ క్యాంప్ లో జనరల్ మెడిసిన్స్, బీపి, మధుమేహం, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, గ్యాస్ట్రో,ఈ.ఎన్.టి తదితర పరీక్షలు నిర్వహించి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేసారు. బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఆయుర్వేదం అనేది శరీరాన్ని, మనసును, ఆత్మను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. నిత్యం ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, లేదా శక్తి తగ్గదల వంటి సమస్యలను తగ్గించి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అవసరమైన ప్రత్యేకమైన చికిత్సలు, ఆయుర్వేదిక ఔషధాలు, జీవనశైలీ మార్పులు పొందగలుగుతారన్నారు. కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పురాతన భారతీయ ఆయుర్వేద వైద్య విధానాలు, అనేక దీర్ఘకాలిక రోగాలను సైతం, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేయగలవు. మన పూర్వీకులు వాడిన ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇలాంటి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. డా. కే.అంజిరెడ్డి మాట్లాడుతూ.. అనవసరంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవడం కంటే, ఆయుర్వేద వైద్యాన్ని అవలంబించడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.మన చుట్టూ ఉన్న అనేక రోగాల నుంచి ఉపశమనం పొందాలంటే, ఆయుర్వేద వైద్యాన్ని నమ్మండి. ఇది మనకు ఆరోగ్యంగా ఉండటానికి, ఆనందంగా జీవించటానికి సహాయపడుతుంది. శిబిరంలో సుమారు 250 మంది స్థానికులు పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి,విజయ్, మధుసూదన్, మోహన్ రెడ్డి, రాజు, వైద్యులు డా. జయచందర్, డా.ఎస్.అజయ్ దుర్గ ప్రసాద్, డా.బి.శివ, డా.విరాజిత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్




**హైదరాబాద్ (జనంసాక్షి) :** బోడుప్పల్‌లోని శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరానికి తెలియజేయడం కోసం ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. మానవ శరీరం యంత్రం లాంటిదని, ఇంధనం లేకపోతే యంత్రం ఎలా పనిచేయలేదో.. అలాగే మానవ శరీరం కూడా ఆహారం లేకపోతే పని చేయడం ఆధునిక జీవన శైలి కారణంగా ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటున్నామో నియంత్రణ లేకుండా పోయిందన్నారు. ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ ఈ వేడుకల్లో సుమారు రెండువందల మంది ఒకటవ తరగతి నుంచి తొమ్మిది వరకు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వందరకాల ఆహార పదార్థాలను. 50కి పైగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అల్పాహారం, పండ్లు, మధ్యాహ్న భోజనం, స్వీట్లు తదితర తినుబండారాలను తీసుకొచ్చారు. ఫుడ్ ఫెస్టివల్ను తిలకించేందుకు విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిసరకాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. 8వ తరగతి విద్యార్థినులు సంహిత, మహిజలు మొదటి బహుమతిని సాధించుకోగా, తొమ్మిదవ తరగతి విద్యార్థులు వెంకటకృష్ణ,ప్రణవ్ ఆదిత్యలు ద్వితీయ బహుమతిని, తృతీయ బ హుమతిని తొమ్మిదో తరగతి విద్యార్థినులు చైత్ర , మాధురిలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి. డైరెక్టర్ సామ అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు. విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రిసార్ట్ శైలి జీవనమే లక్ష్యంగా ఐఖ్యా ఇన్‌ఫ్రా డెవలపర్స్ 'ఈ5వరల్డ్'కు అంకురార్పణ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఐఖ్యా ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో ఐకేఎఫ్ ఫైనాన్స్ సహకారంతో హైదరాబాద్‌లో ఇరవై ఎకరాల విస్తీర్ణంలో లగ్జరీతో కూడిన రిసార్ట్ శైలి జీవనమే లక్ష్యంగా 'ఈ5వరల్డ్' కు అంకురార్పణ జరిగింది. ఈ వివరాలు తెలిపేందుకు బంజారా హిల్స్ లోని తాజ్ డెక్కన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐకేఎఫ్ ఫైనాన్స్ వ్యవస్థాపకులు, ఈ5వరల్డ్ ప్రమోటర్ వీజీకే ప్రసాద్ మాట్లాడుతూ రిసార్ట్ స్టైల్ లివింగ్‌లో సరికొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తున్నామని చెప్పారు. ఇది లగ్జరీ, వెల్నెస్, నేచర్ సమతుల్యతతో డిజైన్ చేయబడిందన్నారు. ఇరవై ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రిసార్ట్ ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. ప్రీమియం సౌకర్యాలు కలవన్నారు. ప్రకృతి నుంచి స్ఫూర్తి పొందే ఆర్కిటెక్చర్ ఇక్కడ ప్రత్యేకత అన్నారు. దీనిని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. మొదటి దశలో 1 నుంచి 5 ఎకరాలు, రెండో దశలో 2 నుంచి 10 ఎకరాలు, మూడో దశలో 3 నుంచి 5 ఎకరాలు అభివృద్ధి చేయనున్నామన్నారు. లగ్జరీ, వెల్నెస్, స్థిరమైన డిజైన్‌తో హైదరాబాదులో కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తున్నామని చెప్పారు. ఇది పచ్చని వాతావరణంలో ప్రశాంతతతో కూడిన ఉన్నత స్థాయి రిసార్ట్ జీవనానికి నిలయంగా ఉండనుందన్నారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్, అర్బన్ ప్లానర్, ఈ5వరల్డ్ వ్యవస్థాపక సభ్యులు కీర్తి షా మాట్లాడుతూ ఈ5వరల్డ్ స్థిరమైన నిర్మాణం, వెల్నెస్ ఆధారిత జీవనశైలిలో ఉంటుందన్నారు. ఆధునిక సౌకర్యాలు ఆస్వాదిస్తూ.. ప్రకృతితో మళ్లీ కనెక్ట్ అయ్యేలా చేయడం మా లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఓపస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం వుప్పుటూరి, న్యాయవాది, బిజినెస్ కన్సల్టెంట్ దేవేంద్ర దాంగ్, ఈ5వరల్డ్ సేల్స్, బ్రాండ్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఎస్ఎస్ఏ మెసెంజర్ల ఉద్యోగులను
# ప్రభుత్వం రెగ్యులరైజ్ చెయ్యాలి

**తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్ఏ మెసెంజర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సత్యనారాయణ**

శామీర్ పేట్ (జనంసాక్షి ): ఎస్ ఎస్ ఏ మెసెంజర్ల న్యాయమైనటువంటి డిమాండ్లను వెంటనే అమలు చేయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న మమ్మల్ని పట్టించుకోవడం లేదని శనివారం రోజు ఇంద్ర పార్కు వద్ద మహాసభ నిర్వహించామని తెలిపారు.వెంటనే ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వం దిగి వచ్చే వరకు ఉద్యమం తప్పదని హెచ్చరించారు .ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రుద్రగిరి, కార్యవర్గ సభ్యులు జంగయ్య కోశాధికారి ఒప్పందం, రాష్ట్ర స్టేట్ కమిటీ పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి సర్వేలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**శామీర్ పేట్ (జనంసాక్షి) :**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగం గా శామీర్‌పేట్ మండలంలోని శామీర్ పేట్‌లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను శనివారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు. కుటుంబ వివరాల సేకరణలో ఏలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవా లన్నారు. ప్రొఫార్మాలను జాగ్రత్తగా భద్రపర చాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

- **ముజాహిద్పూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం**
- **సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కనకం మొగులయ్య**



కుల్కచర్ల, నవంబర్ 16 (జనం సాక్షి): నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కనకం మొగులయ్య అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు దళారులకు వరి ధాన్యం తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దన్నారు.నాణ్యమైన సన్న వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బొలసని భీంరెడ్డి, మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా సెక్రటరీ చంద్ర భూపాల్ రావు, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్,సీఈవో బక్కరెడ్డి, స్థానిక డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు చంద్రయ్య, షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏపిఎం



**బొంరాస్ పేట, నవంబర్ 16( జనం సాక్షి):**
మండల పరిధిలోని ఏర్పుమళ్ళ,నాగిరెడ్డిపల్లి,కొత్తూరు, మెట్లకుంట,బొంరాస్ పేట గ్రామాల్లో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఇన్చార్జి ఏపిఎం సత్యయ్య, సీసీ రాంచంద్రయ్యతో కలిసి పరిశీలించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యం ఎండబెట్టుకొని 17% తేమ ఉండేలా చూసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు త్వరితగతిన ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు ఉన్నారు.



## ఆకాశ దీపంకు ప్రతేకంగా పూజలు

**ఎల్ బి నగర్ నవంబర్ 16(జనం సాక్షి )**
కార్తీక పౌర్ణమి సందర్భంగా శివగంగా కాలనీలో వున్నటువంటి లిసదా శివాలయంలో దీపారాధనతో శివుడికి పూజలు చేయడం జరిగింది. ఈ దీపోత్సవ కార్యక్రమలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం దేవాలయంలో ఆకాశ దీపం ఏర్పాటు చేయడం జరిగింది. మరియు దీపోత్సవం కార్యక్రమలో పాల్గొని ఆ మహాదేవుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, అంబాల మల్లేష్ గౌడ్, కోర్లపల్లి స్వామి, నీలకంఠం రమేష్, నాయకులు తోట మహేందర్ యాదవ్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**కేటీఆర్ సమక్షంలో పార్టీల చేరిన మైనార్టీ నాయకుడు షేక్ అరీఫ్**



**రాజేంద్రనగర్,నవంబర్16(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మైనార్టీ నాయకుడు షేక్ అరీఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉదయం మణికొండ మున్సిపాలిటీ నుండి 250 మంది కార్యకర్తలు 40 కార్లలో తరలి వెళ్లి తెలంగాణ భవన్ లో యువ నేత కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలు విశ్వసిస్తున్నారని, నిస్వార్థమైన టిఆర్ఎస్ నాయకుల కొరత పార్టీకే లేదని, మునుముందు రాష్ట్రంలో మునుపటి పూర్వ వైభవం వస్తుందని నిజమైన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి తగిన హెూదా కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభకళ్ళ ధనరాజ్, సీనియర్ నాయకులు మల్యాది నాయుడు, రాజేంద్రప్రసాద్, రావుకోళ్ళ నాగరాజ్, వేణుగోపాల్ రెడ్డి, కీర్తి లతా గౌడ్, పట్లోళ్ల రూపా రెడ్డి, చాంద్ పాషా, టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో పత్రిక పాత్ర కీలకం

**ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్**



**కోట్ పల్లి, నవంబర్ 16( జనం సాక్షి):** దేశ నిర్మాణానికి ముఖ్య భూమిక పోషించడంలో కీలకపాత్రను పత్రిక కలిగి ఉందని హుమెన్ రైట్స్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ అన్నారు. నవంబర్ 16న జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... ప్రజలకు. ప్రభుత్వాలకు వారదులుగా స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి పునాదులు వేసి నాలుగో స్తంభంగా నిలవడం గొప్ప పరిణామమని అన్నారు. నేడు పత్రిక సోదరుల కృషి. పట్టుదల వెలకట్టలేనిదని. చీకటి. పగలనక ఇక్కడ ఎలాంటి సంఘటనలైన సమాచారాన్ని సేకరించి ప్రజలకు. అటు అధికారుల కళ్ళకు కట్టినట్టు చూయించి. అధికారుల్లోని అన్యాయాలను వెలికి పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**చౌడపూర్ నవంబర్16( జనం సాక్షి):** చౌడపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండీ. ముబీన్ కుమారుని అనారోగ్యం బాధపడుతూ ఉంటే వారి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి నా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరామర్శించడం. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి రామదాస్ నాయక్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల.నర్సింలు, పెంటయ్య,లక్ష్మయ్య, కృష్ణయ్య, యువ నాయకులు మఠం రాజశేఖర్, శంకర్, రమేష్,దాసు, రాములు, శీను, నర్సింలు, మాసయ్య, నర్సింలు, కృష్ణయ్య, రాములు, రామకృష్ణ, రమేష్, నరేష్, చందు, పరిగి అశోక్ చౌడపూర్ మండల బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వాళ్లు పరామర్శించడం జరిగింది.

## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు



**ఎల్బీనగర్ నవంబర్ 16 (జనం సాక్షి)**
కార్తీక పౌర్ణమి ఉత్సవాలలో భాగంగా ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు సౌకర్యంగా అనేక వసతులను ఏర్పాటు చేయటం జరిగిందని ఆలయ ఫౌండర్ చైర్మన్ గుంటి లక్ష్మణ్, ప్రేమ్ కుమార్ ఈవో అర్చక సంఘం ప్రతినిధులు తెలియజేయడం జరిగింది. కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి సత్యనారాయణ స్వామి వ్రతాల నిర్వహణ కోసం ఉపవాస దీక్షలు ప్రత్యేక పూజలకు సంబంధించి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాట్లు చేయటం జరిగిందని తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు